నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 323 | సోమవారం, 20 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# మహిళలకు.. ఉచిత వైద్యం

## బీజేపీ గెలిస్తే ₹5 లక్షలు భరిస్తాం

4

మహిళలకు టీఎంసీ వెన్నుపోటు.. రాష్ట్రపతి వస్తే అవమానించారు

జంగిల్ రాజ్‌ని ఓడించాలి.. బెంగాల్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ

పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌తో కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిందని అన్నారు. బెంగాల్‌లోని బంకురలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పశ్చిమ బెంగాల్ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు.

**వాస్తవ తెలంగాణ:**

# 'బాండెడ్ లేబర్' నిర్మూలన అత్యవసరంచట్టాలను కఠినంగా అమలు చేస్తాం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ:** బాండెడ్ లేబర్ లాంటి దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరముందని



రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క తెలిపారు. ఇప్పటికే ఈ దిశగా పని చేస్తున్న అధికారులను ఈ సందర్భంగా వారు అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని మ్యారీగోల్డ్ హోటల్‌లో ''తెలంగాణలో మానవ అక్రమ రవాణా- బాండెడ్ లేబర్ నిరోధం''పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ, 30-40 ఏండ్ల క్రితం రంగారెడ్డి జిల్లాలోనే అనేక బాండెడ్ లేబర్ కేసులను ప్రత్యక్షంగా చూశానని గుర్తు చేశారు. మహారాష్ట్రలో బాండెడ్ లేబర్‌గా పడిన కష్టాలను ఇద్దరు మహిళలు వివరించిన ఘటనను ప్రస్తావిస్తూ వీటిపై ప్రజల్లో అవగాహన పెరగడం అత్యవసరమని తెలిపారు. ఎవరూ బాండెడ్ లేబర్‌కు లోనుకాకూడదని, అదనపు పని చేస్తే అదనపు వేతనం ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 673 మంది బాండెడ్ కార్మికులను రక్షించినట్టు వెల్లడించారు. వీరిలో పురుషులు, మహిళలు, చిన్నారులు ఉండగా, వ్యవసాయం, ఇటుక బట్టీలు, సాగునీటి పనులు, మత్స్యకార రంగం, గృహ సేవలు, సిమెంట్ పనులు, గొర్రెల కాపరి వంటి రంగాల్లో ఎక్కువగా ఉన్నారని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, చట్టాలను రూపొందించటంతో పాటు వాటిని సమర్థవంతంగా అమలు చేయ టమే ముఖ్యమన్నారు. శాఖల మధ్య సమన్వ యంతో పనిచేసినప్పుడే బాండెడ్ లేబర్, ట్రాఫికింగ్ నిర్మూలన సాధ్యమని తెలిపారు. ఇతర రాష్ట్రాల బాధితుల పట్ల కూడా సమాన గౌరవం, సానుభూతి చూపాలని సూచించారు. గ్రామీణ ఉపాధి, స్వయం సహాయక సంఘాలు, సామాజిక వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా ఈ నేరాలను తగ్గించవచ్చని సూచించారు. డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ బాండెడ్ లేబర్ కేవలం కార్మిక సమస్య కాదన్నారు. ఇది బలవంతపు వ్యవస్థీకృత నేరమని చెప్పారు. బాధితులను తప్పుడు హామీలతో ఆకర్షించి, దోపిడీ పరిస్థితుల్లో బంధించి ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి నుంచి బయటపడటానికి వారికి బాహ్య సహాయం అవసరం అవుతోం దని తెలిపారు.

# ఉత్తర తెలంగాణలో పొలిటికల్ హీట్

- తెలంగాణ రాజకీయ విశ్లేషణ
- ఒకే రోజు రణరంగంలోకి సీఎం, మాజీ సీఎం!
- 20న జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'
- గులాబీ గూటికి కాంగ్రెస్ మాజీ సీనియర్ నేత జీవన్ రెడ్డి
- దానికి కౌంటర్‌గా అదే రోజున మేడిగడ్డ బ్యారేజీకి సీఎం రేవంత్‌రెడ్డి
- నస్తూరుపల్లిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

**కరీంనగర్ వాస్తవ తెలంగాణ:** భానుడి భగభగలను మించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలు రణరంగాన్ని తలపిస్తున్నాయి. ఒకేరోజు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అధినేతలు తమ బలప్రదర్శనకు సిద్ధమవుతున్నారు. తూర్పున కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ఎండగట్టి గులాబీ పార్టీని ఇరుకున పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పశ్చిమాన ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకేరోజు (ఈనెల 20న) పర్యటనలు ఖరారు చేసుకోవడం రాజకీయ ఉత్కంఠ రేపుతోంది. సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డిని చేర్చుకోవడం ద్వారా జగిత్యాల నుంచి తమ పార్టీకి పూర్వవైభవం చాటాలని బీఆర్ఎస్ భావిస్తుండగా.. అదే రోజున మేడిగడ్డను అస్త్రంగా మలచుకుని కౌంటర్ అటాక్ చేయాలని అధికార కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది.

**జగిత్యాల నుంచి 'గులాబీ' జైత్రయాత్ర!**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత చాలా కాలంగా క్షేత్రస్థాయి బహిరంగ సభలకు దూరంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఇప్పుడు నేరుగా జగిత్యాల వివేకానంద స్టేడియం వేదికగా జరగబోతున్న సభకు వస్తుండటం ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పని చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డిని తమ వైపు తిప్పుకోవడంలో బీఆర్ఎస్



నాయకత్వం సఫలమైంది. దీన్ని కేవలం ఒక చేరికగా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకతగా ప్రతిబింబించే ప్రయత్నం చేస్తోంది. ఇందుకోసం 'ప్రజా ఆశీర్వాద సభ'ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వారం రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కేసీఆర్ ప్రసంగం ద్వారా రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో అటాక్ చేసేందుకు గులాబీ దళం సిద్ధమవుతోంది.

**కౌంటర్ అటాక్ దిశగా రేవంత్ 'మేడిగడ్డ' అస్త్రం**

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా గట్టిగానే వ్యూహరచన చేసింది. కేసీఆర్ సభ జరుగుతున్న రోజే.. కౌంటర్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ పర్యటనను సీఎం ఖరారు చేశారు. బ్యారేజీ మరమ్మతుల పరిశీలనకే పరిమితం కాకుండా, కాటారం - - మహాదేవపూర్ మార్గంలోని నస్తూరుపల్లి వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను ఎత్తిచూపుతూ కేసీఆర్‌పై నేరుగా రాజకీయ దాడి చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. మంత్రి శ్రీధర్‌బాబు ఈ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**గతంలో చెల్లని రూపాయి.. ఇప్పుడూ..? : మంత్రి అడ్లూరి**

ఇరు పార్టీల అగ్రనేతల పర్యటనల నేపథ్యంలో, ద్వితీయ శ్రేణి నాయకులు, మంత్రుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. జీవన్‌రెడ్డి పార్టీ వీడటంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన ''గతంలో జీవన్‌రెడ్డిని చెల్లని రూపాయిగా అభివర్ణించిన కేటీఆర్.. ఇప్పుడు ఆయన్ను ఎలా స్వీకరిస్తున్నారు? గతంలో 40 ఏండ్లు పదవులు అనుభవించిన ఆయన ఇప్పుడు పదవులు దక్కలేదన్న అసంతృప్తితోనే పార్టీ మారుతున్నారు' అని విమర్శించారు.

**గుంట నక్కలు భయపడుతున్నాయి : కేటీఆర్, హరీశ్‌రావు**

మంత్రి వ్యాఖ్యలు, సీఎం టూర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం గట్టి కౌంటర్ ఇచ్చారు. శనివారం మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి జీవన్‌రెడ్డితో సమావేశమైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కేసీఆర్ బయటకు వస్తుంటే గుంట నక్కలు భయపడుతున్నాయి. అందుకే రేవంత్ మేడిగడ్డ సభ పెట్టుకున్నారు. రేవంత్ హైట్ చిన్నది కాదు.. మెదడు చిన్నది' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూనే.. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో లేని లోటు కనిపిస్తోందని సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేశారు.

**నీ ఇల్లే కుంగింది..: ఎర్రబెల్లి**

మరోవైపు సీఎం రేవంత్ టూర్‌కు కౌంటర్‌గా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన జిల్లా నేతలతో కలిసి ముందే మేడిగడ్డను సందర్శించారు.

# డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

- సీఎం రేవంత్‌రెడ్డికి ప్రియాంక గాంధీ అభినందనలు




**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సం బంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముం దుంచడంతోపాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షి ణాది రాష్ట్రాల ఐక్యతకు కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ అభి నందించారు. శనివారం ఢిల్లీలో ప్రియాంకగాంధీని సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# రేపు రెండో విడత రైతు భరోసా

- కాటారం సభలో నిధులు విడుదల చేయనున్న సీఎం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** రైతు భరోసా రెండో విడత నిధుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారంలో నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ఎకరాకు రూ. ఆరు వేల చొప్పున పంట సాయం అందనుంది. రాష్ట్రంలో మొత్తం 1.50కోట్ల ఎకరాలు సాగుభూమి ఉండగా 73లక్షల మంది రైతులకు రైతు భరోసా అమలవుతుంది. మార్చి 23న రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత రైతు భరోసా సాయం కింద 3,590కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసింది. రెండో విడతలో రూ.5,653 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. మూడో విడత నిధులను వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు వ్యవసాయ శాఖ తెలిపింది.



# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్చెరు సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం



రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చర్లపల్లి ఈసి నాగర్ ఇటీవల చిన్నారిఅజ్జు మృతిపై బొంతు శ్రీదేవి దిగ్భ్రాంతి...

## --- తల్లి తండ్రులను ఓదార్చినా మాజీ కార్పొరేటర్ శ్రీదేవి..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్‌లోని ఈసీ నగర్ కాలనీలో 3 ఏళ్ల చిన్నారి అజ్జు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద సంఘటన నేపథ్యంలో, ఆదివారం వారి నివాసానికి వెళ్లిన బాలుడి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యం కలిగించారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బొంతు శ్రీదేవి యాదవ్ , చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, తాను ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సుద్దాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

## - ప్రజల దాహం తీర్చిన సర్పంచ్ స్వప్న




**చెన్నూర్, ఏప్రిల్ 19. (వాస్తవ తెలంగాణ న్యూస్) :** సుద్దాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ స్వప్న గ్రామంలో పనుల నిమిత్తం వచ్చి పోయే ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని, ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ప్రజలు పనుల నిమిత్తం బయటకి వచ్చే ముందు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనులను త్వరగా ముగించుకొని వడదెబ్బకు గురికాకుండా నీటిని ఎక్కువగా త్రాగాలని తద్వారా వేసవి ఎండ తీవ్రతనుండి రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి :ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## --ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ ) డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్టుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర -2026 డైరీ ఆవిష్కరణ భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి, ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ , క్లబ్ ప్రధాన సలహాదారు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి మాట్లాడారు.

**జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతూ..ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

జర్నలిస్టుల సమస్యపై రానున్న అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడనున్నట్టుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తనున్నట్టుగా చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్టుగా చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఆకారపు అరుణ్‌పటేల్, నెర్ధం భాస్కర్‌గౌడ్, కోల రవికుమార్‌గౌడ్, ఎండి.రఫిక్, కంది శ్రవణ్ కుమార్, జలీల్‌పాషా, గుడి మధుసూదన్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, పిట్టల నరేష్, తెలంగాణ సంపత్, నాగరాజు, చల్ల వీరారెడ్డి, మార్నేని ఫణీంద్ర, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, పూజల ప్రభాకర్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, సకినాల ప్రసాద్, మేకల దయాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు ఆనంద నరసింహారెడ్డి, పంబిళ్ల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఓంకార్ సంతోష్, పయ్యావుల సంతోష్, లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది కోంద్రోన్ పల్లి గిరిబాబు,క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ భగవాన్ కాలనీలో సీసీ కెమెరాల లక్ష్మారెడ్డి చే ప్రారంభం..







**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని భగవాన్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజల భద్రత కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ఎంతో అవసరమని, సీసీ కెమెరాల ద్వారా నేరాలను నియంత్రించడంతో పాటు శాంతి భద్రతలను కాపాడవచ్చని ఆయన అన్నారు. కాలనీ ప్రజలు కూడా భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షుడు దామోదర్ రెడ్డి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ , సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, వెంకటేష్ , రాఘవ రెడ్డి, శ్రీశైలం, కనకయ్య, యాదగిరి స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిరాంరెడ్డిగూడెంలో సమైక్య భవనం నిర్మాణం



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 19** చౌటకూర్ మండల్ శేరిరాంరెడ్డిగూడెం గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణ పనులను ఆదివారం ఉప సర్పంచ్ చింత చంద్రయ్య ప్రారంభించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసిం హ సమైక్య సంఘానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహోర్నిశలు పనిచేస్తున్నామన్నారు. గ్రామ మహిళా సంఘం సభ్యులు ఒక చోట కూర్చుని సమావేశాలు, తీర్మానాలు చేసేందుకు ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారు సభ్యుడు మన్నె అనితవినయ్కుమార్, వార్డు సభ్యులు, చింత అంజనేయులుముదిరాజ్, బైరు సంతోష, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కలాలి రంగాగౌడ్, నాయకులు ఎర్ర నాగభూషణం. దుబాషి శ్రీనివాస్, లక్ష్మీ. బైరు వీరమ్మ, ఎంపల్లి కేశవులు, వీఆర్ఎ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి గ్రామంలో భూలక్ష్మి అమ్మవారి మూడు సంవత్సరాల బోనాల వార్షికోత్సవాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో భూలక్ష్మి అమ్మ మరియు భవాని అమ్మవారికి గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్ రాజు మూడు సంవత్సరాల నుండి ఎంతో ఘనంగా భవాని మాత కు అలంకరణతో పూజలతో నైవేద్యాలు బోనాలు





ఊరేగింపు మహిళలు ఎంతో ఘనంగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు వార్డ్ నెంబర్లు పెద్దలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడిరాజునుఆహ్వానించినతాళ్లపల్లి గ్రామస్తులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కరపత్రికను పులిమామిడి రాజుకు అందజేస్తున్న గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులు సదాశివపేటపట్టణం సంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి గ్రామంలో తేది:26-04-2026 ఆదివారం రోజున నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు ఆలయ కమిటీ సభ్యులు అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు పులిమామిడి రాజుకు తెలిజేశారు. ఇట్టి దైవకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పులిమామిడి రాజును ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు అదేవిధంగా ఈ మహోత్సవ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఎం. ప్రమోద్, వీరన్న, శ్రీనివాస్ రాజ్ కుమార్, హర్షవర్ధన్, శ్రీశైలం, శ్రీకాంత్, రాజుసత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

# మహిళ శక్తిని అవమానిస్తున్న కాంగ్రెస్ అనుబంధ కూటమి...

## దమ్మైగూడ చౌరస్తాలో బిజెపి నరేష్ పటేల్ ఆధ్వర్యంలో నిరసన



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నారీ శక్తి వందన్ అధినియం బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకత్వంలోని ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ద్వంద్వ వైఖరికి నిరసనగా.. దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ శాఖ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో భారీ లిరాస్తారోకో, నిరసనలి నిర్వహించారు.. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు డొంకెన రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: **ప్రతిపక్షాల అసలు రంగు బయటపడింది:**

మహిళా వ్యతిరేక ధోరణి:లి దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లుకు ప్రధాని మోదీ మోక్షం కలిగిస్తుంటే, ఏదో ఒక వంకతో అడ్డుపడటం ఈ కూటమికి అలవాటుగా మారింది.



ఓటు బ్యాంకు రాజకీయాలు:లి మహిళా సాధికారత కంటే తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడమే లక్ష్యంగా.. కులాలు, సబ్-కోటాల పేరుతో బిల్లును పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారు. చరిత్ర సాక్షిగా: గతంలో పార్లమెంటులో బిల్లును చింపి వేసిన వారే నేడు ఈ కూటమిలో భాగస్వాములుగా ఉండటం వారి చిత్తశుద్ధికి నిదర్శనం.

**మహిళా లోకం గమనిస్తోంది!**

మహిళా శక్తిని తక్కువగా అంచనా వేసే ఏ రాజకీయ శక్తికైనా రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని రవీందర్ గౌడ్ హెచ్చరించారు.

మా హక్కు – మా అధికారం.. అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు!" అంటూ ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ డివిజన్ అధ్యక్షులు తోట నరేష్ ,సీనియర్ నాయకులు సంపత్ యాదవ్, సుజాత నాయక్, ప్రశాంతి, సాహితీ, గోపినాథ్, కృష్ణ, ధర్మేందర్, చక్రపాణి, బాలయ్య, హరికుమార్, అరవింద్, రామేశ్వర్ ప్రసాద్, నాగేంద్ర, సురేందర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, మల్లికార్జున్ రావు, నందకుమార్, కోటమరాజు, ఆనంద్, శేఖర్ గౌడ్, రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ లో ఆల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

### .పలు కాలనీ సమస్యలపై పరిష్కార సమాలోచనలు..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం ఎంఎంసీ పరిధిలో ఆల్ కాలనీ ఎగ్జిక్యూటివ్ కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ఈ అన్ని కాలనీ ల అభివృద్ధి, అందుకు తగిన ప్రణాళిక చర్యలపై ఆలోచన సమాహారం తో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి

**అధ్యక్షుడు:**మాజేటి వేణుగోపాల్

**వర్కింగ్ అధ్యక్షుడు:**సిహెచ్ సాయినాథ్ గౌడ్

**ఉపాధ్యక్షుడు:**చదలవాడ దేవి ప్రసాద్ రావు

**ప్రధాన కార్యదర్శి:**ప్రవీణ్ రాజు సహాయ కార్యదర్శి: పి. కుమార్ యాదవ్


**ఆర్గనైజింగ్ కార్యదర్శి:**ఎస్. భాస్కర్ రెడ్డి


**ఖజాంచి:టి. రామ్ రెడ్డి** కార్యవర్గ సభ్యులు:, ఎం. శ్రీనివాస్ రావు,వై. హనుమంత్ రావు

,పి. వి. రాఘవ రావు లు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది అని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలియచేశారు.



## తృటిలో తప్పిన పెనుప్రమాదం స్కూటీపై పడ్డ స్తంభం





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** జీడిమెట్ల సర్కిల్ పరిధిలో ఆదివారం సాయంత్రం ప్రకృతి ప్రకోపించింది. ఒక్కసారిగా విరుచుకుపడిన ఈదురుగాలులు, వడగళ్ల వాన బీభత్సాన్ని సృష్టించాయి. గాలి వేగానికి తట్టుకోలేక విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు భారీ వృక్షాలు కూలిపోవడంతో ఎం.ఎన్. రెడ్డి నగర్ మరియు పరిసర బస్తీలు అంధకారంలో మునిగిపోయాయి.

**కుప్పకూలిన విద్యుత్ వ్యవస్థ - తృటిలో తప్పిన ప్రాణనష్టం:**

సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమైన ఈదురుగాలుల ధాటికి విద్యుత్ తీగలపై భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీని ప్రభావంతో అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు పునాదులతో సహా పెకలించుకుపోయి నేలకొరిగాయి. కొన్ని చోట్ల స్తంభాలు మధ్యలోకి విరిగి రోడ్లపై పడటంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా పద్మనగర్ ఫేస్ 2,ఎం.ఎన్. రెడ్డి, సాయిబాబా నగర్, దత్తాత్రేయ నగర్,కూడలి లో ఓ భారీ చెట్టుతో పాటు విద్యుత్ స్తంభం నేరుగా అక్కడ ఉన్న స్కూటీపై కూలిపోయింది. అదే సమయంలో అక్కడ ఉన్న ఓ ద్విచక్ర వాహనదారుడికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. 4:30 గంటలకు నిలిచిపోయిన సరఫరా, రాత్రి 7:00 గంటలు దాటినా పునరుద్ధరణకు నోచుకోలేదు. స్తంభాలు నేలమట్టం కావడంతో పాటు తీగలు అల్లిబిల్లిగా జడలు కట్టడంతో మరమ్మతులు చేయడం సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది.

**నరకయాతన పడుతున్న కాలనీవాసులు:**

వేసవి తాపం నుండి వర్షం చల్లదనాన్ని మోసుకొచ్చినా, విద్యుత్ లేకపోవడంతో ఆ సంతోషం ఆవిరైపోయింది. చీకటి పడటంతో కాలనీలు, బస్తీల్లో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొబైల్ సిగ్నల్స్ పనిచేయకపోవడం, ఇళ్లలో నీటి మోటార్లు వేసుకోలేకపోవడంతో నిత్యావసర అవసరాలకు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

వీధులన్నీ చీకటిమయంగా మారడంతో జనం ఇళ్ల నుండి బయటకు రావడానికి కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**యుద్ధ ప్రాతిపదికన పనులు:**

ఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నేలకొరిగిన స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. రహదారులకు అడ్డంగా పడిన చెట్లను మున్సిపల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ నష్టం సంభవించడంతో విద్యుత్ పునరుద్ధరణకు మరికొన్ని గంటల సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# మహిళలకు.. ఉచిత వైద్యం

## బీజేపీ గెలిస్తే ₹5 లక్షలు భరిస్తాం

- మహిళలకు టీఎంసీ వెన్నుపోటు
- రాష్ట్రపతి వస్తే అవమానించారు
- జంగిల్ రాజ్‌ని ఓడించాలి
- బెంగాల్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ



**వాస్తవ తెలంగాణ :** పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్‌తో కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిందని అన్నారు. బెంగాల్‌లోని బంకురలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పశ్చిమ బెంగాల్ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. "పశ్చిమ బెంగాల్ మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్నారు. 2029 నుంచి ఇది అమలులోకి రావాలని కోరుకున్నారు. నేను కూడా ఇందుకు ప్రయత్నించా. కానీ, టీఎంసీ మాత్రం దీన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో ఏం జరిగిందో అందరూ చూశారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి మహిళలకు టీఎంసీ వెన్నుపోటు పొడిచింది. బెంగాల్ ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కాకూడదని టీఎంసీ కోరుకుంటోంది. వారి మహా జంగిల్ రాజ్యాన్ని అడ్డుకుంటారనే మమతా బెనర్జీ పార్టీ ఇదంతా చేస్తోంది. ప్రజలు జంగిల్ రాజ్యాన్ని ఓడించాలి" అన్నారు..

### మహిళా రాష్ట్రపతిని అవమానించారు..

గిరిజనుల అభ్యున్నతి కోసం బీజేపీ పని చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. "తొలిసారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ. ఈ రోజు ప్రపంచం అంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గౌరవిస్తోంది. కానీ, రాష్ట్రపతిని టీఎంసీ ప్రభుత్వం అవమానించింది. ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వచ్చినప్పుడు ఎలా అవమానించారో తెలుసు. ఈ చర్య ద్వారా గిరిజన తెగల్ని కూడా ఆ పార్టీ అగౌరవపరిచింది. టీఎంసీ నిత్యం గిరిజనుల్ని అవమానిస్తూనే ఉంది. రాష్ట్రపతిని అవమానించడాన్ని గిరిజనులు ఎప్పటికీ మర్చిపోరు. గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయిస్తాం. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పేద మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తాం. ఉచితంగా డయాలసిస్ నిర్వహిస్తాం" అని మోదీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీల్లో ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే.

## మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అంటూ బీజేపీ దుష్ప్రచారం చేస్తోంది.. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**వాస్తవ తెలంగాణ** డీ లిమిటేషన్ తో కలిపి మహిళా బిల్లును ప్రవేశపెట్టడంలోనే బీజేపీ చేస్తున్న కుట్ర దాగి వుంది కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళల సాధికారతకు కట్టుబడి వుంది వచ్చే సమావేశంలో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి నిర్మలా జగ్గారెడ్డి కామెంట్స్ మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం అని బీజేపీ దుష్ప్రచారం చేస్తోంది గతంలోనే మహిళా బిల్లు ఆమోదం పొందేలా చేసింది కాంగ్రెస్ పార్టీ కేవలం బీజేపీ వాళ్లు దీనిని ఒక ఆయుధంగా మార్చుకోవాలని కుట్ర చేశారు ఆడజాలక పాత గజ్జెలు అన్నట్లుగా ఉంది బిజెపి నాయకుల ధోరణి డీలిమిటేషన్ లో మహిళా బిల్లును కలపడమే ఇందుకు నిదర్శనం బీజేపీలో ఒక్కరినైనా ప్రధాని స్థాయికి తెచ్చారా? కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ ప్రధాని పదవిని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విషయాల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ వస్తోందిమీకు దమ్ము, ధైర్యం ఉంటే పార్లమెంట్ లో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టండి.. కాంగ్రెస్ తప్పకుండా మద్దతునిస్తుందిఅందుకు విరుద్ధంగా కేవలం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. డీ లిమిటేషన్, మహిళా బిల్లులను వాడుకుంటోంది కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళలకు సరైన ప్రాధాన్యత ఇస్తోంది.దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాధాన్యం తగ్గించేలా, ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేయడానికి...బీజేపీ డి లిమిటేషన్ బిల్లు పేరిట కేవలం ఓట్ల రాజకీయం చేస్తోంది. పైగా మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అంటూ బురద జల్లే ప్రయత్నం చేస్తోంది.తెలంగాణలో మహిళలను కోటీశ్వరులను చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన సాగుతోందివచ్చే సమావేశాల్లో మహిళా బిల్లును సెపరేట్ గా ప్రవేశ పెట్టాలి. లేని పక్షంలో మహిళల హక్కులను సాధించుకునేలా పోరాటం చేస్తాం ఈ విలేకరుల సమావేశంలో సదాశివ పేట మున్సిపల్ ఛైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనిత, సదాశివపేట వైస్ ఛైర్ పర్సన్ రేణుక చిరు, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, కిరణ్ గౌడ్, చిరు, సిద్దన్న, మోతీ లాల్ నాయక్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట ఒక వరం.. పరమేశ్వర్ రెడ్డి. పాల్గొన్నా నెమలి అనిల్ కుమార్...



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2.5 లక్షల ఎల్‌ఓసీ (రాజ) చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సుశీల కి మంజూరైన రూ.2,50,000/– ఆర్థిక సహాయాన్ని వారి అల్లుడు మల్లారెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. సుశీల త్వరగా కోలుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రజల కష్టాల్లో అండగా నిలబడటం, బాధితుల పక్షాన ఉండటం మా బాధ్యత అని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు. సేవ భావంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## మతోన్మాద బిజెపి నీ ఓడించండి ప్రజాస్వామ్యాన్నికాపాడండి సి పి ఐ




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మతోన్మాద బీజేపీ నీ ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం కట్టబెట్టినది రాష్ట్రాలకు చిన్నచూపు ముసాయిదా తయారు చేసి మొన్న జరిగిన పార్లమెంట్లో బిల్లు పెట్టారు గమనించిన ఇండియన్ వ్యతిరేకించడంతో బిల్లు తెగిపోయింది.ఢిల్లీ కొటేషన్లు బిల్లును వ్యతిరేకించడం ఎగిపోయింది ప్రజాస్వామ్య. మొత్తం మీద బిజెపి మతోన్నద ఎజెండా ప్రజా సాంఘిక శక్తులు ఏకమై ఓడించాలి. కులం మతం పేరుతో మరియు దేశాన్ని ఏకచిత్రపయంగా ప్లాన్ చేసింది. రాబోయే స్వరత్క ఎన్నికల్లో బిజెపి మతోన్ద ఎజెండాను కుట్రలని తింపి కొట్టాల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అనసూయ. బుజ్జమ్మ. లలిత. లింగం తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపానదేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, సంజీవ రెడ్డి, నరసింహ రెడ్డి, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794